# ఐదేళ్ళ పథకం

## దంతూరి పండరినాథ్

ఎన్నికల్లో ఎం.ఎల్.ఏగా పోటీచేస్తున్న పార్వతీశం చూడడానికి సన్నటి పెదాలు, వెడల్పు నోరు, పాలిపోయిన శరీర ఛాయ.... అతడో సక్సెస్‌ఫుల్ 'క్రిమినల్' లాయర్‌లా కనపిస్తాడు. కాని అతడు 'క్రిమినల్ లాయర్' మాత్రం కాదు. మామూలు మధ్యతరగతివాడు.

'పబ్లిక్ మీటింగ్'లో అతడు ఉపన్యసించే తీరుకూడా చాలామందిలా ఉద్రేకపూరితంగా లేదు. ప్రశాంతంగా చిన్న గొంతుతో విషయాన్ని స్పష్టంగా వివరిస్తున్నట్టుంది.

అతని మాటలకు అక్కడి ప్రజతేకాదు. సాయంత్రపు చల్లగాలికూడా 'ఆల్కాహాల్' తాగినట్టు మత్తుగా ఊగుతోంది.

అతడు చెప్పుకుపోతున్నాడు.

"ఎన్నికల్లో గెలవడంకోసం, మిమ్మల్ని మభ్యపెట్టి ఓట్లేయించుకోవడంకోసం నేను శుష్క

**అయితే ప్రజల్లోనూ, రాజకీయనాయకుల్లోనూ మరో వదంతి వ్యాపించింది. పార్వతీశానికి ముఖ్యమంత్రిమీదే అనుమానం ఉందనీ, ఆయన్నే 'రెడ్ హాండెడ్'గా పట్టుకోవడానికేదో వలపన్నుతున్నాడనిన్నీ, అందుకని ....**

వాగ్దానాలు చేయడంలేదు. నన్ను గెలిపిస్తే అవినీతి, లంచగొండితనం అంతు చూస్తాను. అందుకని నేనో 'ఐదేళ్ళ పథకం' రూపొందించాను. మళ్ళీ ఎన్నికలొచ్చేలోగా అన్నది చేసి చూపిస్తాను. మాట తప్పను. అవినీతి అంతుచూసే నా 'ఐదేళ్ళ పథకం' విజయవంతం అవడానికి మీ సహాయం, విశ్వాసం నాక్కావాలి. నన్ను గెలిపించండి"

అతని మాటలు అరటి పండులోకి గుండుసూది గుచ్చుకుపోతున్నంత నిశ్శబ్దంగా అక్కడి జనం మనసుల్లోకి చొచ్చుకుపోతున్నాయి.

ఉపన్యాసం జరిగింది.

ఎలక్షన్లు అయిపోయాయి.

పార్వతీశం బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచాడు. తన ఐదేళ్ళ పథకాన్ని వెంటనే అమలులో పెట్టాడు.

మొదటి సంవత్సరం ఒక జూనియర్ ఆఫీసర్ లంచం తీసుకుంటుండగా పార్వతీశం అతడ్ని రెడ్‌హాండెడ్‌గా పట్టుకున్నాడు.

విషయం ప్రజలకు తెలిసింది. కొందరు మెచ్చుకున్నారు. కొందరు నవ్వుకున్నారు. మరికొందరు 'కొత్తకొత్తలో ఇలాగే వుంటారు' అనుకున్నారు. సీనియర్ రాజకీయ నాయకులు 'అనుభవం లేనివాడు' అనుకుని చాటుగా నవ్వుకుని ఎదురుగా అభినందించారు.

ఆర్నెల్లు తిరక్కుండానే ఓ ఎస్.ఐ.ని లంచం తీసుకుంటుండగా పట్టుకున్నాడు. 'యాంటి కరప్షన్' అధికారులు అతన్ని ప్రోత్సహించారు.

మరో రెండు నెలలు తిరక్కుండానే ఓ సీనియర్ అవినీతి ఆఫీసర్‌ని పట్టుకుని బేడీలు వేయించాడు. ప్రజలు హర్షించారు.

కొందరు అతనికి బహిరంగ సన్మానం చేయడానికి ముందుకొస్తే ఒప్పుకోలేదు. నిర్మొహమాటంగా అలాంటి సన్మానాలను విమర్శించాడు. ప్రజల్లో అతనిమీద అభిమానం మరింత పెరిగింది.

రెండవ సంవత్సరం—

అతని కార్యక్రమం మామూలుగానే సాగిపోతోంది.

ఓ త్రీస్టార్ హోటల్‌లో కేబరే డాన్సులు చూసీ చూడనట్టు ఊరుకోవడానికిగాను సదరు హోటలు యజమాని ఓ పోలీసు ఆఫీసరుకి లంచం ఇస్తుండగా కపేమని ఊడిపడ్డాడు పార్వతీశం. లంచం ఇచ్చేవాణ్ని పుచ్చుకునేవాణ్ని అరెస్టు చేయించాడు.

ఇలా వరుసగా జరుగుతూనే వున్నాయి. అసలు విషయం అతనికెలా తెలుస్తుందో, ఎలా వలపన్నుతాడో అంతా అగమ్యగోచరంగా వుండేది.

అతనిమీద రోజురోజుకూ ప్రజల్లో ఆదరాభిమానాలు పెరిగిపోతున్నాయి. అతనికి తన మంత్రివర్గంలో ఏదో ఒక స్థానం కల్పించడం మంచిదనిపించింది 'చీఫ్ మినిస్టర్'కి. ఓ చిన్న మంత్రిపదవినిచ్చి తన స్వచ్ఛంద పరిపాలనని చాటుకున్నాడు.

మూడవ సంవత్సరం—

ఏదో ఓ మంత్రిపదవి దొరికిందికదా అని పార్వతీశం తన బాధ్యతని ప్రక్కన పెట్టలేదు. ఇప్పుడు పెద్ద లెవెల్లో లంచగొండి అధికారులను పట్టుకోవడం ప్రారంభించాడు.

ప్రజల్లో అతని పలుకుబడి ఎలా పెరుగుతున్నా, లంచాలకు మరిగినవాళ్ళకు మాత్రం అతడో సింహస్వప్నం అయ్యాడు. పట్టుబడ్డవాళ్ళ స్థానంలోకి కొత్త అధికారులు రావడం పాత కాంట్రాక్టర్లు, పాత వ్యాపారస్తులు 'బ్లాక్ లిస్టు'లోకి వెళ్ళి కొత్త కాంట్రాక్టర్లు, కొత్త వ్యాపారస్తులు వెలుగులోకి రావడం జరిగిపోతోంది.

కోటిరూపాయల కాంట్రాక్టు విషయంలో ఓ ప్రభుత్వాధికారి ఐదు లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నాడు పార్వతీశం. పాపం ఆ అధికారి అతణ్ని ఎన్నోవిధాలుగా బతిమాలుకుని వదిలిపెట్టమని ప్రాధేయపడ్డాడు. అతని గోడు వింటే గోల్కొండ ఖిల్లా గోడకున్న చిన్న సున్నం పెచ్చు అయినా రాలిపడేదేమోగాని, పార్వతీశంలో ఏ మార్పూలేదు. అతణ్ని కటకటాల వెనక్కి పంపించాడు.

మళ్ళీ పేపర్లలో ఈ విషయం రాష్ట్రమంతా వ్యాపించింది. ఇంత ఖచ్చితమైన లీడరుని ప్రభుత్వం ఓ చిన్న మంత్రి పదవిమాత్రం ఇచ్చి చేతులు దులుపుకున్నదనీ, మంచివాళ్ళకి గుర్తింపు దొరకదనీ ... ఇలా ఇలా ప్రజల్లో 'కామెంట్స్' వినవచ్చాయి.

నాలుగో సంవత్సరం—

ప్రభుత్వానికి ప్రజల కామెంట్ల గురించి, పార్వతీశం గురించి తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఏర్పడింది. అతనికి ఓ మంత్రిపదవి (ఇప్పుడున్నది డిప్యూటీ కాబట్టి) ఇస్తే ప్రజలు సంతోషిస్తారుగాని, ఇచ్చేందుకు అతనికి 'తగిన పదవి ఏమిటా?' అన్న ఆలోచనలో పడ్డాడు ముఖ్యమంత్రి. ఏదో నిర్ణయం తీసుకునేవరకు పార్వతీశానికి కొన్ని ప్రత్యేకమైన డ్యూటీలు వేయించాడు. ఇప్పుడు కోట్లకొద్దీ రూపాయలతో ముడిపడ్డ కాంట్రాక్టులన్నీ పార్వతీశం స్వయంగా పరిశీలించి సంతకం చేస్తేగాని ముందుకు కదలవు. కాంట్రాక్టర్ల బిల్లులు, వ్యాపారస్తుల బిల్లులు పూర్తిగా పరిశీలించి పార్వతీశం సంతకం చేస్తే తప్ప వాళ్ళకు డబ్బులు ముట్టవు. ఇలాంటి ఎన్నో కీలకమైన

పనుల్లో పార్వతీశాన్ని ముఖ్యమైన వ్యక్తిగా పెట్టాడు ముఖ్యమంత్రి.

ఎంతో బిజీగా వున్న పార్వతీశం ఇక వేరే పనులకు తీరిక లేకుండా ఉన్నాడని, ఇక ప్రత్యక్షంగా వచ్చి లంచగొండులను పట్టుకునే అవకాశం లేదని అంతా అనుకుంటున్న సమయంలో అతను ఏకంగా ఓ మినిస్టర్‌నే పట్టుకున్నాడు. రూలింగ్ పార్టీ, అపోజిషన్ పార్టీకూడా తెల్లబోయింది.

మర్నాడు కార్లో వెళ్తున్న పార్వతీశంని కొంతమంది 'దుండగులు' ముట్టడించారు. హత్యచేసే ప్రయత్నం చేస్తుండగా 'ప్రజలు' చూసి అడ్డుపడ్డారు. తమ నాయకుణ్ణే రక్షించుకుని దుండగులను పోలీసులకు పట్టించారు. పార్వతీశం తనని చంపడానికి వచ్చిన దుండగులను జాలిగా చూశాడు.

''వాళ్ళని వదిలేయండి'' అన్నాడు పోలీస్ అధికారితో పార్వతీశం.

''వాళ్ళని ప్రశ్నించి నిజమైన నేరస్తులను పట్టుకుని కోర్టుకు తీసుకెళ్ళాలి సార్'' అన్నాడు పోలీస్ అధికారి ఆవేశంగా.

''నిజమైన నేరస్తులెవరో నాకు తెలుసు. చెప్పి ప్రయోజనం లేదు. వదిలేయండి'' అన్నాడు.

''కాని...'' నసిగాడు పోలీస్ అధికారి.

''రెండు డబ్బులకోసం, ఓ పూట తిండికోసం నేరం చేసిన పేదవాడు నిజమైన నేరస్తుడు కాదు. పేదవాళ్ళంటే నాకు ప్రేమ, జాలీ ఉన్నాయి. మీరు వదిలేయకపోతే... నామీద హత్యాప్రయత్నం చేసిన వాళ్ళు 'వీళ్ళుకాదు' అని స్టేట్‌మెంట్ ఇవ్వాల్సి వుంటుంది''

పోలీసు అధికారి మరోమాట మాట్లాడలేక వదిలేశాడు. ఆ దుండగులు మొహం కిందికి వంచుకుని పార్వతీశం కాళ్ళమీద పడ్డారు.

విషయం తెలిసిన ప్రజలు అతని ఔదార్యానికి ఆశ్చర్యపోయారు. గాంధీ మహాత్ముడు మళ్ళీ పుట్టాడన్నారు. ఇంకా ఎన్నో విధాల పొగడ్తలు... పాటలు... నినాదాలు...

చీఫ్ మినిస్టరు పార్వతీశాన్ని అర్జంటుగా మినిస్టర్‌ని చేసి పత్రికలకు 'న్యూస్' పంపించాడు.

ఇంత కాలానికి పార్వతీశానికి ప్రభుత్వంలో ఓ గుర్తింపు వచ్చిందని, సరైన పదవి దొరికిందనీ ప్రజలు సంతోషపడ్డారు.

ఐదవ సంవత్సరం—

పార్వతీశం చాలా ఎదిగిపోయాడు. ముఖ్యమంత్రి ఎప్పుడంటే అప్పుడు అతణ్ని పిలిపించుకుని ప్రభుత్వ సమస్యలను చర్చించడం ప్రారంభించాడు

అయితే ప్రజల్లోనూ, రాజకీయనాయకుల్లోనూ మరో వదంతి వ్యాపించింది. పార్వతీశానికి ముఖ్యమంత్రిమీదే అనుమానం ఉందనీ, ఆయన్నే 'రెడ్ హేండెడ్'గా పట్టుకోవడానికేదో వలపన్నుతున్నాడని



న్ని, అందుకని పార్వతీశంతో ముఖ్యమంత్రి మంచి సంబంధాలు ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడనీ... అలా... అలా...

ఓరోజు ముఖ్యమంత్రి తన చేంబరులో పార్వతీశంతో ఏకాంతంగా చర్చలు జరుపుతున్నప్పుడు అడిగాడు.

''ఐదేళ్ళలో మీరు అవినీతినీ, లంచగొండితనాన్ని అంతు చూస్తారని ఎలక్షన్లలో అన్నట్టు గుర్తు. నాలుగేళ్ళు దాటి ఆర్నెల్లు అయింది. ఏదో ఐదేళ్ళ పథకం కూడా వేశానన్నారు. ఏమయింది?' అని.

''నేనూ అదే ప్రయత్నంలో వున్నాను'' అన్నాడు పార్వతీశం. ''నల్లడబ్బును కూడబెట్టిన వాళ్ళను ఆ డబ్బుతో సహా పట్టుకుని దాన్ని ప్రజాహిత కార్యక్రమాలకు వినియోగించాలి. ఆర్నెల్లకన్నా ఎక్కువ సమయం లేదు. చాలా జాగ్రత్తగా చేయాల్సిన కార్యక్రమం. నన్నిలా నిందీసినందుకు థాంక్స్. చాలావరకు అనుకున్నది సాధించాను. కాని అవినీతి అంతులేనిదేమోననిపిస్తున్నది. మీ సహాయంకూడా కావాలి''

''ఓ మంచి పనిచేస్తానంటే నా సహాయం ఎప్పుడూ వుంటుంది. చెప్పండి''

''మన రాష్ట్రంలో కొన్ని వందల కోట్ల నల్లధనం వుందంటే మీరు నమ్ముతారో లేదో''

''దాన్నెలా బయటకు తీస్తారు?''

''నేను ఈ విషయంలో చాలా సమాచారం సేకరించాను. ప్రపంచంలో ఏ దేశస్తుడయినా స్విస్ దేశపు బ్యాంకుల్లో నల్లధనం దాచుకునే వీలుందన్న విషయం అందరికీ తెలుసు. అలా దాచుకునే డబ్బు చాలా ఎక్కువ మొత్తంలో వుంటుంది. అయితే ధనాన్ని, బంగారాన్ని మన దేశం ఏర్‌పోర్టుల్లో చెకింగ్ అధికార్ల కళ్ళు గప్పి తీసుకుపోవడం చాలా రిస్కుతో కూడుకుని వుంటుంది. ఒకవేళ పట్టుబడితే ధనమూ, పరువూ పోయి నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అందుకని మనదేశంలోనే కొందరు ఘరానా వ్యక్తులు అలాంటి బ్యాంకునొకదాన్ని ప్రారంభించారు.

''నిజమా?!'' ఆశ్చర్యపోయారు ముఖ్యమంత్రి

''మన ఇంటెలిజెన్స్ రిపోర్ట్ అలా వుంది. కాని పూర్తి నిజం నాక్కూడా తెలియదు. ఆ బ్యాంకులో రహస్య ఎక్కౌంటు తెరిచి నల్ల ధనాన్ని దాచుకునే వాళ్ళ పేర్లు, వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు పొక్కనివ్వమని ఆ బ్యాంకు అధికారులు 'ఖచ్చితమైన నమ్మకాన్ని' ఇస్తూ చాలా పకడ్బందీగా వ్యవహరిస్తున్నారనిమాత్రం తెలిసింది''

''అయితే ఇంకా ఆలస్యం దేనికి? వెంటనే ఇన్వెస్టిగేట్ చేసి అందులో డబ్బు దాచుకున్నవాళ్ళనూ, బ్యాంకు అధికార్లనూ పట్టుకోండి''

''అదీ ఆలోచించాను. అయితే కొన్ని ఇబ్బందులున్నాయి. ఆ బ్యాంకు మన రాష్ట్రంలో లేదు. అక్కడ ధనం దాచుకున్నవాళ్ళంతా దేశంలో చాలా పలుకుబడి వున్నవాళ్ళయి వుంటారు. ఈ మధ్య స్విస్ బ్యాంకుల్లో జరిగిన గొడవం మూలంగా చాలామంది తమ ధనాన్ని తిరిగి తీసుకుని వచ్చి ఈ బ్యాంకులో వేసుకున్నారట. ఇక వాళ్ళెంత గొప్పవాళ్ళయి వుంటారో, ఎంత ధనం అక్కడ మూలుగుతుందో ఆలోచించండి. కాబట్టి బ్యాంకు వాళ్ళతో వ్యవహారం జరిపి పట్టుకోవడం వీలుపడదు పట్టుకున్నా నిరూపించడం సాధ్యం కాదేమో!''

''అవన్నీ ఆలోచించకండి. ఎలాగయినా వివరాలు సేకరించండి. కనీసం మన రాష్ట్రానికి సంబంధించిన వాళ్ళ వివరాలయినా కనుక్కొని చెప్పండి. తరువాత ఏం చేయాలో నేనాలోచిస్తాను''

''సరే మీ ఆదేశాల ప్రకారమే చేస్తాను. అయితే నాకు కొన్ని ప్రత్యేక అధికారాలు కావాలి''

''ఏమిటవి?''

''ఇన్వెస్టిగేట్ చేయడానికి ఎప్పుడంటే అప్పుడు ఆ రాష్ట్రానికెళ్ళడానికి నాకు పర్మిషన్ కావాలి. ఎవరూ ఎట్టి పరిస్థితుల్లోనూ నా ఇన్వెస్టిగేషన్‌లో కల్పించుకోకూడదు. మన రెండు రాష్ట్రాల మధ్య, అవసరం అయితే రాజకీయ సంబంధాలగురించి మాట్లాడే అధికారం కావాలి''

''పన్నెండు గంటల్లోగా అందుకు సంబంధించిన పేపర్లు మీ చేతిలో వుంటాయి. నెలరోజుల్లో నేనడిగిన వివరాలు మీరు నాకందజేయాలి. ఎవ్వరూ మీ పనిలో కల్పించుకోరు''

''ఇది కేవలం ఓ ప్రయత్నం మాత్రమే''

''మీరు ప్రయత్నించాక జరగని పనంటూ వుండదు'' నవ్వారు చీఫ్ మినిస్టరు.

''ఒకవేళ జరక్కపోతే... నేను అసమర్థుణ్ని అని మంత్రిపదవినుండి తీసేస్తారేమో!'' క్షణం గంభీరంగా ఆగి మళ్ళీ అన్నాడు పార్వతీశం. ''ఇది పరాయి రాష్ట్రానికి సంబంధించిన విషయం కాబట్టి పూర్తి బాధ్యత నేను తీసుకోనని ముందే మనవి చేసుకుంటున్నాను. కావాలంటే నన్ను ఇప్పుడే పదవినుండి తొలగించవచ్చు. నాకు పదవీ వ్యామోహం లేదు''

''నో నో... మీరపార్థం చేసుకున్నారు. నాకలాంటి ఉద్దేశ్యం లేదు.'' అని ఆప్యాయంగా భుజం తట్టారు. 'మీలాంటి ప్రజాసేవకులు దొరకటమే అరుదు''.

అన్నట్టుగానే పన్నెండు గంటల్లో పార్వతీశానికి కావాల్సిన పేపర్లు అందించబడ్డాయి.

ఇరవై రోజుల్లో పార్వతీశం ఆ రాష్ట్రానికి మూడుసార్లు వెళ్ళివచ్చాడు. సేకరించిన వివరాలన్నీ జాగ్రత్తగా పరిశీలించాడు. చివరకు ఓ రాత్రంతా



### ఎందుకు?

''ఎందుకమ్మా వెంకాయమ్మా ! యింత ఉప్మా... కాఫీ...?'' అన్నాడు అతిథి ఆనందరావు.

''తినండి బాబాయ్‌గారూ! బయటకు పోతే మళ్ళీ భోజనానికేం వస్తార్లే అని... అంది వెంకాయమ్మ.

—గీత (గుంటూరు)




### క్షుర కోరిక


ధర్మేంద్ర ఆ మధ్య ఓ మందు పార్టీ మంచి ఇంటికొచ్చి కాజువల్‌గా అద్దం చూసుకునే సరికి మందు మత్తు అంతా ఒక్కసారిగా వదిలిపోయిందట.

''అమ్మో... లావు అయిపోతున్నాన' 'ని బాధపడిపోతూ మర్నాడే స్టేట్స్‌కి ఎగిరిపోయాడు లావు, బరువు తగ్గించుకోడానికి.

ముసలి హీరోకి ఇంకా ఈ క్షుర కోరికలేంటో.

—చింతమూరి కృష్ణమూర్తి





నవలా రచయితలు

"వీడు యూనిట్ పరీక్షల్లో కాపీ రాసాడటండీ" ఫిర్యాదుగా అంది పద్మావతి.

"పోనీలేవే. ఇలాంటివాళ్ళే పెద్దయ్యాక నవలా రచయిత లౌతారు'

నవ్వుతూ అన్నాడు శ్రీనివాసులు.

—పద్మశ్రీ (మాణిక్యారం)

నిద్రపోకుండా ఆలోచించి ఓ పథకం రూపొందించుకున్నాడు. పదేళ్ళ పథకంలో ఆఖరి ఘట్టం అది.

మరునాడుదయం హుటాహుటిన బయలుదేరి ఆ రాష్ట్రానికి వెళ్ళాడు. కనీసం హోటలుకెళ్ళి విశ్రాంతికూడా తీసుకోకుండా 'ఏర్‌పోర్ట్'నుండి లగేజితోనే సరాసరి ఆ బ్యాంకు ప్రెసిడెంట్ గదికెళ్ళాడు. లోపలికెళ్ళేటప్పుడు కోటుజేబు తడుముకున్నాడు. 0.2 రివాల్వర్ గట్టిగా తగిలింది. అపాయింట్‌మెంట్ తీసుకోకుండా వెళ్తున్నందుకు ఆపుతున్న సెక్రటరీని కూడా పట్టించుకోలేదు.

నేరుగా ప్రెసిడెంట్‌కి తన ఐడెంటిటీని చూపెట్టి ముఖ్యమంత్రి ఇచ్చిన అధికారులకు సంబంధించిన పేపర్లు అందించాడు.

ఆ ప్రెసిడెంట్ ముందు కంగారుపడ్డాడు. తర్వాత సెక్రటరీని కూల్‌డ్రింక్స్ తెమ్మని బయటకు పంపించాడు.

గదిలో చాలా 'రిచ్‌నెస్' కనిపిస్తోంది. ఏర్ కండిషనర్, సౌండ్ ప్రూఫ్ తలుపులు, వాల్-టు-వాల్ కార్పెట్లు, ఖరీదైన ఫర్నిచర్."

"చెప్పండి. నేను మీకేం సేవచేయగలను?" ఎంతో వినమ్రతతో అడిగాడు ప్రెసిడెంట్.

ఎలాంటి ఉపోద్ఘాతమూ లేకుండా తనొచ్చిన పని గురించి చెప్పి, అక్కడ నల్లధనం దాచుకున్న వాళ్ళ పేర్లు, వివరాలూ కావాలని అడిగాడు పార్వతీశం.

అతడు రెండు నిమిషాలు మాట్లాడలేదు. తర్వాత మాటలు కూడగట్టుకున్నట్లు అన్నారు. "మీరు చెప్పింది నిజమని ఒప్పుకోవడానికి నాకెలాంటి అభ్యంతరమూ లేదు. కాని మీరడిగిన వివరాలు మాత్రం చెప్పలేను. క్షమించండి"

"అయితే 'దేశద్రోహం' నేరంకింద మిమ్మల్ని అరెస్టు చేయాల్సి వస్తుంది. జాగ్రత్త!"

"నేను దేశానికి చేసిన ద్రోహం ఏమిటో మీరు నిరూపించలేరు. ఎందుకంటే మీ ముందు ఒప్పుకున్నట్టు నేను బహిరంగంగా ఒప్పుకోను. నా స్టేట్‌మెంట్‌ని మీరు రహస్యంగా టేప్‌చేసినా అది కోర్టులో 'విట్నెస్'కింద పనికిరాదు."

"అది తర్వాత విషయం. ముందు అరెస్టుచేసి ట్రయల్స్‌కి..."

పార్వతీశం మాట పూర్తికాకుండానే అన్నాడు "ఈ బ్యాంకు స్థాపించిన వాళ్ళ హోదాలు మీకు తెలియవు. క్షణాల్లో నన్ను విడిపించగలరు"

"ఘన రాష్ట్రాలమధ్యనున్న రాజకీయ సంబంధాలు చెడిపోతాయి. బాగా ఆలోచించుకోండి"

"అది నా సమస్య కాదు"

చటుక్కున రివాల్వర్ తీశాడు పార్వతీశం.

అతడు కంగారుగా చూశాడు.

"ప్రాణాలమీద ఆశ వుంటే చెప్పండి" కఠినంగా అన్నాడు.

క్షణంలో అతడు తిరిగి కోలుకున్నాడు. "నో ప్రాబ్లెమ్స్, సర్! నేను డ్యూటీలో చచ్చినా చంపివేయబడినా, నా భార్యాబిడ్డల పూర్తిబాధ్యత మా 'మేనేజ్‌మెంట్' తీసుకుంటుంది."

"నువ్వు డ్యూటీలో లేనప్పుడు చంపిస్తాను"

"నా డ్యూటీ... ఇరవై నాలుగంటలూ..."

"నీ వీక్ పాయింట్ తెలిసింది. 'టెర్రరిస్టు'ల పేరుతో నీ భార్యాపిల్లల్ని 'కిడ్నాప్' చేయిస్తాను" రెచ్చిపోయాడు.

అతడు తేలిగ్గా నవ్వాడు. "వాళ్ళెక్కడో విదేశాల్లో హాయిగా వున్నారు. ఈ ఏర్పాట్లుకూడా మా మేనేజ్‌మెంట్ ముందుచూపుతో చేయించింది"

"ఈ బ్యాంకుమీద రెయిడ్ చేయిస్తాను.

"మీ ఇష్టం. కాని ఈ భవనాన్నంతా కూలగొట్టినా మీకు చిల్లిగవ్వకూడా దొరకదు. ధనందాచిన స్థలం కనుక్కోవడం అసాధ్యం. మేం అలాంటి ఏర్పాటు చేసుకోకపోతే ఎప్పుడో బిజినెస్ మానేసుకోవాల్సి వచ్చేది.

అతడు కొరుకుడుపడని వ్యక్తిలా కనిపించాడు పార్వతీశానికి.

"కాని ఒక్క విషయం చెప్పు" అన్నాడు పార్వతీశం. "మీరు ఓ రహస్య బ్యాంకు నడుపుతున్న విషయం ముందే ఒప్పుకోకపోతే సరిపోయేదిగా. ఎందుకు ఒప్పుకున్నట్టు?"


క్షణం తర్వాత అన్నాడు ప్రెసిడెంట్ "అది మా వ్యాపార దక్షతలో ఓ రహస్యం. అంతకంటే... ఏం చెప్పలేను"

"గుడ్... చాలా తెలివైనవాళ్ళే... కాని..." అంటూ పార్వతీశం తన సూట్‌కేస్ టేబిల్‌మీద పెట్టి తెరిచాడు.

బ్యాంక్ ప్రెసిడెంట్ గుడ్లుమిటకరిస్తూ అందులోకి చూశాడు.

"ఇప్పుడు నమ్మకం కుదిరింది. నాకూ... మీ బ్యాంకులో ఓ రహస్య ఎకౌంట్ తెరవాలని వుంది" అతని చేతులు సూట్‌కేస్‌లోని కరెన్సీ కట్టలను, బంగారాన్ని ఆప్యాయంగా తడుముతున్నాయి.

* *






మ్యూచువల్

'నువ్వు మా అమ్మని చేసుకోగా లేంది నేను మీ అమ్మను పెళ్ళి చేసుకుంటే తప్పేంటి అన్నట్టు.

సన్నిడియోల్... హీరోయిన్ డింపుల్ కపాడియాతో ధర్మేంద్ర నటిస్తోంటే ధర్మేంద్ర హిట్ హీరోయిన్ జయప్రదతో సన్నీ నటిస్తున్నాడు.

ప్రేమ సన్నివేశాల్లో డింపుల్‌తో ధర్మేంద్ర కన్నా జయప్రదతో సన్నీ చాలా బాగా చేస్తున్నాడుట.

ధర్మేంద్ర అనుభవం కన్నా సన్నీ యువరక్తం గొప్పదన్నమాట.

—వింజమూరి కృష్ణమూర్తి